

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 15 మార్చి 2025




# పటిష్ట భావ జాలం, సైద్ధాంతిక పోరాటమే జనసేన బలం




* ప్రజలకు మేలు చేసే మార్పును జనసేన కోరుకుంటుంది
* దేశ గతిని మార్చే యువ నాయకత్వాన్ని అందించడమే నా కల
* సనాతన ధర్మం అంటే సమాజంలో అందరికీ మేలు జరగాలని కోరుకోవడమే
★ దేశంలో బహు భాషల అవసరం ఉంది
* ఉత్తరాది, దక్షిణాది అని పదేపదే మాట్లాడటం సబబు కాదు
* నియోజకవర్గాల పునర్విభజనపై చర్చ అవసరం
* దేశాన్ని ముక్కలు చేసే ఆలోచనలు తప్పు
★ సెక్యులరిజం పేరుతో ఒక్కొక్కరికి ఒక్కో న్యాయం అంటే ఎలా..?
* జయకేతనం ఆవిర్భావ సభలో జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్

''రుద్రవీణ వాయిస్తా
అగ్నిధార కురిపిస్తా
తిరుగుబాటు జెండా ఎగురేస్తా
దుష్టపాలన నుంచి విముక్తి కలిగిస్తా'' – అన్న తెలంగాణ ప్రజాకవి శ్రీ దాశరథి కృష్ణమాచార్య పంక్తులే జనసేనకు బలం.

శతఘ్ని న్యూస్: అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వమని తొడలు కొట్టిన వారిని ఎదిరించి వంద శాతం స్ట్రైయిక్ సాధించడమే జనసేన స్వర్ణ ప్రస్థానం. బలమైన భావజాలం, గొప్ప సిద్ధాంతాలతో ప్రయాణం మొదలుపెట్టి ప్రజలకు మేము అండగా నిలుస్తామని భరోసా నింపిన గొప్ప ధైర్యం జనసేన పార్టీదని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు అన్నారు. చాలా భయాలు, బాధ్యతలుండే సగటు మధ్య తరగతి వ్యక్తిగా ఎదిగి, ప్రజల కోసం పని చేయాలనే తలంపుతో జనసేన పార్టీని ప్రారంభించి వంద శాతం స్ట్రయిక్ రేటు సాధించడం ప్రజల ఆశీర్వాదం, దేవుడి రాత అన్నారు. తప్పును తప్పు అని, ఒప్పును ఒప్పు అని చెప్పడమే నా సిద్ధాంతం అని పేర్కొన్నారు. పిఠాపురంలో జరిగిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం 'జయ కేతనం' సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "చాలా మంది ఢిల్లీ స్థాయి జర్నలిస్టులు పవన్ కళ్యాణ్ లెఫ్టిస్టు, రైటిస్టు, సెంట్రిస్టు అని పదేపదే రకరకాలుగా రాస్తున్నారు. నేను ఒకటే చెప్పదల్చుకున్నా. నేను చెగువేరాను ప్రేమిస్తా.. నారాయణ గురును గౌరవిస్తా. నేను లోకమాన్య బాలగంగాధర్ తిలక్ కు నమస్కరిస్తా.. జయప్రకాశ్ నారాయణ్ భావజాలం అభిమానిస్తా.. మదర్ థెరిసాకు మొక్కుతా... భగత్ సింగ్ ను గుండెల్లో పెట్టుకుంటా. నేను చెగువేరాను ప్రేమిస్తా అంటే లెఫ్టిస్టు అవ్వాల్సిన అవసరం లేదు. ఓ వైద్య విద్యార్థిగా కేవలం రోగులకు చికిత్స చేయడమే కాదు.. సమాజాన్ని కాపాడటానికి చికిత్స చేయాలనే ఉన్నత ఆశయంతో ఆయన దేశం కాని దేశం కోసం, మనుషుల కష్టాలను అర్థం చేసుకొని పోరాడారు. అది నాకు ఇష్టం. నేను మనుషుల్లో ఉండే గొప్పదనాన్ని ప్రేమిస్తా. ఆరాధిస్తా. మంచి ఎక్కడున్నా తీసుకుంటా. అదే నా సిద్ధాంతం. భావజాలం. భిన్నమైన వ్యక్తుల్లో ఏకత్వం అనే మంచిని చూడటమే నాకు తెలుసు. జనసేన ఏడు సిద్ధాంతాలను ఎంతో మదించి పార్టీ నిర్మించుకున్నాం. వాటిని తప్పనిసరిగా పాటిస్తూ ముందుకు వెళ్తాం. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు మార్చే వాడే అయితే ఈ దశాబ్దకాల ప్రయాణం ఎలా సాధ్యం..? ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని ఎలా నిలబడ్డాం..?



★ రాజకీయాలు చేయాలంటే బాబాయ్ ను హత్య చేయాలా..?

రాజకీయాలను చాలా బలంగా దేశం కోసం చేస్తాం. ప్రజల శ్రేయస్సు కోసం చేస్తాం. రాజకీయాలు చేయాలంటే తెల్లగడ్డం వేసుకొని పుట్టక్కర్లేదు. ముఖ్యమంత్రి కొడుకే అవ్వాల్సిన అవసరం లేదు. కేంద్రమంత్రి మేనమామ కావాల్సిన అవసరం లేదు. బాబాయ్ ని చంపాల్సిన అవసరం అంతకంటే లేదు. నేను నిత్య విద్యార్థిని. జ్ఞాన సముపార్జన నిత్యం చేస్తూనే ఉంటాను. ఎన్నో థియరీలు, సిద్ధాంతాలు, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, సమకాలీన అంశాలను ఎన్నో పుస్తకాలను చదివే నేను సిద్ధాంతాలను రూపొందించుకున్నాను. వాటిని బలంగా నమ్ముతాను. పార్టీని ముందుకు తీసుకెళ్లడం కోసం ఎంత కష్టపడ్డానో, ఇబ్బందులు పడ్డానో నాకు తెలుసు. ఒకప్పుడు కరాటేలో అద్భుతంగా రాణించిన నేను ఇప్పుడు కనీసం నా చిన్న కొడుకును ఎత్తుకోలేని పరిస్థితిలో ఆరోగ్యం పాడయింది. రాజకీయాల్లో రెండు మార్గాలుంటాయి. ఒకటి బలంగా అధికారం కావాలనే ఆకాంక్ష అయితే, రెండోది ఆశయాలు, సిద్ధాంతాలను నమ్మి ముందుకు సాగడం ఉంటాయి. నేను రెండోది ఎంచుకున్నాను. నేను సైద్ధాంతిక రాజకీయాలను ఎంచుకున్నాను. సమాజంలో సమతుల్యత, సమభావం రావాలనే అందరిలో చైతన్యం రగిలించాలనే తపనతోనే జనసేన ముందుకు వెళ్లింది. రిజిస్టర్ పార్టీ నుంచి రికగ్నైజ్డ్ పార్టీగా ఎదిగింది.

* మార్పు అనేది సహజం

రాజకీయాల్లో మార్పు అనేది సహజం. ప్రజలకు మంచి జరుగుతుందని భావించినపుడు మార్పు ముఖ్యం. మనకు నీరునిచ్చే నదులే బోలెడు మార్పులతో ముందుకు సాగుతాయి. నేను మార్పు కోసం, ప్రజల బాగు కోసం రాజకీయాల్లోకి వచ్చిన వాడిని. ఓట్ల కోసం, పదవుల కోసం కాదు. ఎంజే అక్బర్ అని ఢిల్లీ జర్నలిస్టు తాను పూర్తిగా బీజేపీ వ్యతిరేక భావజాలంతో ఒక పుస్తకం కూడా రాశారు. నా మీద కూడా ఎన్నో రాశారు. అలాంటి వ్యక్తి 2014లో బీజేపీ నుంచి ఎంపీ అయ్యారు. పూర్తిగా బీజేపీని వ్యతిరేకించే ఎంజే అక్బర్ మారినపుడు నేను మంచి కోసం మారితే తప్పేంటి..? నెల్లూరులో ఉన్నపుడు నేను చాలామంది కమ్యూనిస్టులను చూశాను. వారి పిల్లలేమో క్యాపిటలిస్టులుగా కనిపించేవారు. పెద్దలు కమ్యూనిస్టులు, పిల్లలు క్యాపిటలిస్టులు కాకూడదని ఎక్కడా లేదు. మార్పు అనేది చాలా సహజం. ఎదగడానికి అయినా, దిగజారడానికి అయినా మార్పే కీలకం. నేను ఎప్పుడూ అనాలోచితంగా నిర్ణయం తీసుకోను, అడుగు వేయను. అన్ని ఆలోచించిన తర్వాతే ముందుకు సాగుతాను.

* ఊరికి 100 మంది యువ నాయకుల్ని దేశానికి అందించాలి

గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు 2047కు వికసిత్ భారత్ అని, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 2047 స్వర్ణ ఆంధ్రప్రదేశ్ అని లక్ష్యాలు నిర్దేశించుకున్నారు. బలమైన దేశం తయారు కావాలంటే బలమైన నాయకత్వం కావాలి. అది భవిష్యత్తును నిర్దేశించే యువత నుంచే రావాలి. నా కల, స్వప్నం ఒకటే. 2047కు దేశానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఊరికి 100 మంది యువ నాయకత్వాన్ని అందించాలి. దీనికి అనుగుణంగా నా ప్రయాణం ఉంటుంది. దేశ విభజన సమయంలో శ్రీ వల్లభాయ్ పటేల్ గారిని ఒకరు దేశ విభజన ఎందుకు ఆపలేదు అంటే మాలో శక్తి సన్నగిల్లింది అని సమాధానం ఇచ్చారు. అంటే దేశానికి ఆలోచించే నాయకులు కావాలి. బలమైన నాయకత్వం లేకపోతే బూతులు తిట్టేవాళ్లు, నిద్రపోయే వాళ్లను ఎన్నుకోవాల్సిన దుస్థితి వస్తుంది. దాన్ని మార్చాలి. తప్పు జరిగితే ప్రజలు కూడా చైతన్యవంతులై కోపంతో రగిలిపోవాలి. వందల కోట్లు రాజకీయ నాయకులకు ఎలా వస్తున్నాయని ప్రశ్నించాలి. మీ నాయకులు వ్యక్తిగత విషయాలను మాట్లాడితే ప్రజలే నిలదీయాలి. కోపం లేని సమాజంలో మార్పు సాధ్యం కాదు.

* నా రక్తంలోనే హిందుత్వం ఉంది

చాలామంది అకస్మాత్తుగా పవన్ కళ్యాణ్ హిందు ధర్మ పరిరక్షకుడు అయిపోయాడు. సనాతనవాది అయిపోయాడు అని మాట్లాడుతున్నారు. వారికి

కొనసాగింపు 2వ పేజీలో...

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 15 మార్చి 2025




చెప్పేదొక్కటే. నా రక్తంలోనే హిందుత్వం ఉంది. నేను 21 సంవత్సరాల వయసు నుంచి దీక్షలు చేస్తూ వచ్చాను. మొదటి నుంచి సనాతన ధర్మం పాటిస్తున్నవాడినే. నాకు సర్టిఫికేట్లు ఇవ్వాల్సిన అవసరం లేదు. నేను ఎవరి దగ్గరా ప్రూఫ్ చేసుకోవాల్సిన అగత్యం లేదు. నాకు హిందుత్వం, సనాతన ధర్మం అనేది ఓట్ల కోసం అయితే 219 ఆలయాల మీద దాడి జరిగినపుడు నేను ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టాలి కదా..? కాని నేను సంయమనం పాటించాను. నిత్యం శ్రీరాముడిని కొలిచే మాకు రాముడు విగ్రహం తల నరికితే కోపం రాకూడదు అని చెప్పడానికి మీరెవరు..? హైదరాబాద్ లో ఓ నాయకుడు మాకు 15 నిమిషాలు సమయం ఇస్తే హిందువులందరినీ అంతం చేస్తామని చెబితే మేం మాట్లాడకూడదని చెబుతారేంటీ..? బతుకమ్మను హేళన చేస్తూ మాట్లాడితే మౌనంగా ఉండమని చెబుతారేంటీ..? మేం పూజించే పార్వతీదేవి, లక్ష్మి దేవిలను తిడతారు. అయినా ఏం అనకూడదు అంటే ఎలా..? ఆ జనరేషన్ వెళ్లిపోయింది. ఇప్పుడు మేం తప్పును తప్పు అనే చెబుతాం. అల్లాకు, జీసస్ కు ఓ న్యాయం అమ్మవారికి ఓ న్యాయం అంటే కుదరదు.

* సనాతనం అంటే మంచి ధర్మం

సనాతన ధర్మం పాటించిన విజయనగర రాజులు మసీదు నిర్మించారు. బంగ్లాదేశ్ ఏర్పాటుకు సనాతన ధర్మం పాటించే ఆలోచనే మూలం. పాకిస్థాన్ మొదటి లా మినిస్టర్ శ్రీ జోగింద్రనాథ్ మండల్ గారు పాకిస్థాన్ వెళ్లిన తర్వాత అక్కడ ఆయన కుటుంబం ఊచకోతకు గురైతే మళ్లీ భారతదేశానికి కాందిశీకుడిగా వచ్చి చనిపోయారు. ఒకప్పుడు పాకిస్థాన్ లో 10 నుంచి 12 శాతం మేర హిందువులు ఉంటే ఇప్పుడు అక్కడ 1 నుంచి 2 శాతానికి తగ్గిపోయారు. బంగ్లాదేశ్ లో నిత్యం హిందువులు నరకయాతన అనుభవిస్తున్నారు. కాని భారతదేశంలో ముస్లింలను, క్రైస్తవులను ఎంతో గౌరవిస్తాం. వారిని సమాజంలో సొంతవారిగా చూసుకుంటాం. ఇది సనాతన ధర్మం చూపించిన గొప్ప దారి. అంతా బాగుండాలని, అందరూ బాగుండాలని కోరుకోవడమే సనాతన ధర్మ లక్ష్యం. తిరుపతి లడ్డూ కల్తీ జరిగినపుడు కూడా నేను దోషులను పట్టుకోవాలని అన్నాను తప్ప ఇస్లాం, క్రైస్తవం గురించి మాట్లాడలేదు. ఆఖరికి కల్తీ చేసిన వారు కూడా హిందువులనే తేలింది. తప్పు జరిగినపుడు తప్పు జరిగిందని నిర్భయంగా చెబుతాం. మా మనోభావాలు గాయపడినపుడు బయటకు వచ్చి మాట్లాడతాం. దానిలో తప్పేముంది.

* సూడో సెక్యూలరిజం వద్దు

సెక్యూలరిజం అంటే ఎవరు తప్పు చేసినా వారిని శిక్షించడం కావాలి. ఓట్ల కోసం మాట్లాడటం కాదు. సూడో సెక్యూలరిస్టులకు అందరికీ చెబుతున్నా. ఎక్కడ తప్పు జరిగినా దాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలి. గోద్రాలో అల్లర్లు జరిగినపుడు దాన్ని అంతా ఖండించాలి. అలాగే కరసేవకుల రైలును తగులబెట్టినపుడు కూడా అలాగే స్పందించాలి. ఈ దేశంలో ఓట్ల కోసం కొందరు సూడో సెక్యూలరిస్టులుగా మాట్లాడటం మంచిది కాదు. జనసేన ఓటు బ్యాంకు రాజకీయాలు చేయదు. ఎక్కడ తప్పు జరిగినా తప్పుగా చెబుతాం. ఎవరైనా సరే ఏ మతం వారు అయినా సరే మొదట తప్పు చేసిన వారిని కచ్చితంగా శిక్షించాల్సిందే. ఇదే కోరుకుంటాం. ఒక్కొక్కరికి ఒక్కో న్యాయం ఉంటుంది. దానికోసం సెక్యూలరిజం తీసుకురావడం కరెక్టు కాదు.

* బహు భాషలు భారతదేశానికి మంచిది

దేశంలో అన్ని భాషలను గౌరవించాలి. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ బలం. త్రిభాష సిద్ధాంతం వద్దు.. హిందీ మాకొద్దు అనే తమిళనాడు నాయకులు వారి తమిళ సినిమాలను హిందీ డబ్ చేయడం మానుకోండి. ఉత్తరాది రాష్ట్రాల నుంచి పని వాళ్లను తీసుకురావడం మానేయండి. డబ్బులు మాత్రం హిందీ రాష్ట్రాల నుంచి కావాలి. వారి భాషను మాత్రం మాకొద్దు అంటే ఎలా..? భాషలను ద్వేషించాల్సిన అవసరం లేదు. సంస్కృతంలో మంత్రాలు చదవకూడదని చెబుతారు. సంస్కృతం దేవ భాష. హిందూ ధర్మంలో ఆ భాషలోనే మంత్రాలను పఠిస్తారు. ఇస్లాం ప్రార్థనలు అరబిక్ లో ఉంటాయి. కేవలం హిందువులను మాత్రమే మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడటం ఎందుకు..? భాషల మధ్య వైరుధ్యాలు సృష్టిస్తే భారతీయుల మధ్య ఐక్యత, సమాచార మార్పిడి కూడా క్లిష్టమైపోతుంది. రూపాయి మార్కును బడ్జెట్ నుంచి తొలగిస్తే రాష్ట్రానికో పద్ధతి పెట్టాల్సిన పరిస్థితి వస్తుంది. ఇది దేశానికి మంచిది కాదు.

* దేశం నుంచి విడిపోతామని ఎలా చెబుతారు..?

ఏదైనా సమస్య ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలి. చర్చించుకోవాలి. అంతేగాని దేశం ఏమైనా కేకు ముక్కలాగ ప్రతిసారి దేశం నుంచి విడిపోతామని మాట్లాడతారేంటీ..? మీలాంటి వాళ్లు విడిపోతే నాలాంటి వాళ్లు కలపడానికి కోట్ల మంది వస్తారు. ప్రతిసారి ఉత్తరాది, దక్షిణాది అని మాట్లాడతారు. ఉత్తరాదిన కైలాసంలో శివుడు కొలువైతే, దక్షిణాదిన ఆయన బిడ్డ మురుగన్ నివాసం ఉంది. తండ్రిబిడ్డలను ఎలా వేరు చేయలేరో, దేశాన్ని అలాగే వేరు చేయలేరు. దేశం నుంచి విడగొట్టాలని మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడండి. భాష, భావం వేరు అని దేశాన్ని విడగొట్టాలని చూస్తే సహించేది లేదు. ఒక ఇంట్లోని కుటుంబ సభ్యుల్లోనే రకరకాల మార్పులుంటాయి. అలాంటిది ఇంత భిన్నమైన దేశంలో కొన్నిమార్పులు సహజం. రాజకీయ వైరుధ్యాలను దేశాన్ని విచ్ఛిన్నం చేసేలా మార్చకండి.

* నియోజకవర్గాల విభజనపై చర్చకు రండి

నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని కొందరు మాట్లాడుతున్నారు. ఇలాంటివి ఏమైనా ఉంటే పూర్తిస్థాయిలో చర్చిద్దాం రండి. ఇంకా అసలు ప్రకటన రాకముందే రాజకీయాల కోసం విషయాన్ని పెద్దగా చేయడం, లబ్ధి పొందాలని చూడటం సరికాదు. ఉన్నతమైన పదవుల్లో ఉన్నవారు జాగ్రత్తగా మాట్లాడాలి. లేకుంటే ప్రజలు తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉంది. ద్రవిడ ఉద్యమాన్ని ప్రారంభించిన పెరియార్ కూడా బలిజ నేత. దేశమంతటికి బలమైన భావజాలం మనల్ని కలిపి ఉంచింది. దాన్ని గుర్తుంచుకోండి.

* జనసేనది మరపురాని ప్రయాణం

2003లోనే నా తల్లిదండ్రులకు రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పాను. నన్ను చిన్నప్పటి నుంచి చాలా సున్నితంగా పెంచారు. నాన్న నన్ను డిగ్రీ చేస్తే ఎస్సై అవుతావని, జీవితం సెటిల్ అవుతుందని చెప్పేవారు. కాని నేను సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని ఎదిగాను. 2006లో పుస్తకాలను చదవడం, సమాజాన్ని అభ్యసించడం మొదలుపెట్టాను. అప్పట్లోనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీ శ్రీపతి రాముడు గారు బహుజన సిద్ధాంతాల గురించి చెబుతూ, మీరు రాజకీయాల్లోకి రావాలని కోరారు. ఆయనతో తరుచూ మాట్లాడుతుంటాను. మేధావులు నాలో రాజకీయ నాయకుడ్ని చూశారు. 11 సంవత్సరాల జనసేన ప్రయాణంలో రాజకీయ శత్రువులను 11కి పరిమితం చేశాం. సగటు మనిషిగా ఉండటం, ఆలోచించడం నాకు ఇష్టం. నాలోని భావ తీవ్రత నన్ను పార్టీ పెట్టేలా చేసింది. ఈ ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన సోదర సమానులు, పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారికి, మొదటి నుంచి నాతోనే ప్రయాణం చేసిన శ్రీ పిడుగు హరిప్రసాద్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. జన సైనికులు, వీర మహిళలే నా బంధం. అనుబంధం. మీరే జనసేనానికి రక్త సంబంధం. బాధ్యతగా ముందుకు వెళ్దాం. 100 శాతం స్ట్రైక్ రేటుతో పుట్టిన బిడ్డను జాగ్రత్తగా కాపాడుకుందాం. భవిష్యత్తు మనదే'' అన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 15 మార్చి 2025







# ప్రశ్నించే స్థాయి నుంచి సమస్యలు పరిష్కరించే స్థాయికి ఎదిగింది



★ 11 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో అవమానాలు... మరెన్నో ఛీత్కారాలు
★ కష్టకాలంలో అండగా నిలబడింది జన సైనికులు, వీర మహిళలే
★ ప్రజా ఉద్యమాలు నిర్మించి ప్రజల అభిమానం చూరగొన్నాం
★ 100 శాతం స్ట్రైక్ రేట్ తో సరికొత్త చరిత్రను లిఖించాం
★ పిఠాపురం జయకేతనం సభలో జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: 'జనసేన పార్టీ రాజకీయ ప్రస్థానంలో 11 ఏళ్లు ముగిశాయి. 12వ వసంతంలోకి అడుగుపెట్టాం. ఎన్నో అనుమానాలు... మరెన్నో అవమానాలు దాటుకొని దేశం కోసం, రాష్ట్ర ప్రజల కోసం నిలబడ్డాం. ప్రశ్నించే పార్టీ ఇప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించే పార్టీగా ఎదిగింది. అసలు ఈ పార్టీ ఏంట్రా.? అనే స్థాయి నుంచి పార్టీ అంటే ఇదేరా అన్న స్థాయికి చేరుకున్నాం. ఈ విజయం వెనుక వెన్నెముకలా నిలబడింది జన సైనికులు, వీర మహిళలే' అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పేర్కొన్నారు. పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా జరిగిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం జయ కేతనం సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "11 ఏళ్లు చాలా కష్టమైన ప్రయాణం చేశాం. ఎన్నో ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చాం. ఈ ప్రయాణంలో తనతో పాటు నిలబడి ప్రయాణం చేసిన ప్రతి ఒక్కరినీ శ్రీ పవన్ కళ్యాణ్ గారు గౌరవించారు. కొంతమంది ఆ గౌరవాన్ని నిలబెట్టుకోలేకపోయారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, బిడ్డల భవిష్యత్తు కోసం అని త్రికరణ శుద్ధిగా నమ్మి ప్రయాణం చేసిన ప్రతి ఒక్కరు ఈ రోజు మీ ముందు కూర్చున్నాం. నేను పార్టీలో చేరినప్పుడు ఆయన నాతో ఒక్కటే చెప్పారు... ఈ ప్రయాణం పదవుల కోసం కాదు... ప్రజలకు అండగా నిలబడే యువ నాయకత్వాన్ని తయారు చేయగలిగితే అదే చాలు అన్నారు. ఈ రోజు ప్రజలకు అండగా నిలబడే నాయకత్వాన్ని తయారు చేస్తున్నారు.

*** మాది ఎప్పుడూ ప్రజాపక్షమే**

జనసేన పార్టీది ఎప్పుడూ ప్రజల పక్షమే. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా... అధికారంలోకి రాగానే మరోలా మారిపోయే పార్టీ కాదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రోడ్ల దుస్థితిపై గుడ్ మార్నింగ్ సీఎం సార్ అనే డిజిటల్ క్యాంపెయిన్ చేశాం. అధికారంలోకి రాగానే పల్లె రోడ్లకు మహర్దశ తీసుకొచ్చాం. పంచాయతీరాజ్ శాఖ ద్వారా పల్లెల్లో 3300 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు వేశారు. నాయకులు వెళ్లడానికే భయపడే ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లి మరీ రోడ్లు నిర్మిస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నరసాపురం వేదికగా మత్స్యకారుల ఉపాధికి గండి కొట్టే 217 జీవోను వ్యతిరేకించాం. అధికారపక్షంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే జీవోను రద్దు చేశాం. వైసీపీ హయాంలో రైతుల ఇక్కట్లను తెలుసుకోవడానికి గోదావరి జిల్లాల్లో పర్యటించాము. కాకినాడలో దీక్ష కూడా చేశాం. అధికారంలోకి రాగానే 5.42 లక్షల మంది రైతుల నుంచి 33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. రూ.7800 కోట్లు 24 గంటల్లోనే అన్నదాతల ఖాతాల్లో జమచేశాం. ప్రజలు మనస్ఫూర్తిగా జనసేన పార్టీని నమ్మారు కనుక 2024 సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ తో ఆశీర్వదించారు. జనసేన పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా అధికార పక్షంలో ఉన్నా విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే చేస్తుంది.

*** కూటమి స్ఫూర్తిని కాపాడే బాధ్యత మనపైనే ఎక్కువ**



అమరావతిలో రైతుల పడుతున్న ఇక్కట్లను ఢిల్లీ పెద్దల వద్దకు తీసుకువెళ్లింది శ్రీ పవన్ కళ్యాణ్ గారు. విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు నినాదంతో ఏర్పాటైన స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేస్తున్నామని కేంద్రం ప్రకటించగానే ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలకు పరిస్థితి వివరించి వినతిపత్రం ఇచ్చి దానిని అడ్డుకున్నది శ్రీ పవన్ కళ్యాణ్ గారు. వేలాది మంది కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడితే వారి కుటుంబాలకు అండగా నిలబడింది శ్రీ పవన్ కళ్యాణ్ గారు. తన సొంత నిధులు నుంచి రూ. 5 కోట్లు ఇచ్చారు. ఇలా భారతదేశంలో ఏ రాజకీయ నాయకుడైనా ఇచ్చారా..? ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, కేరళ నుంచి చాలా మంది కార్యకర్తలు, అభిమానులు ఆవిర్భావ సభ కోసం తరలివచ్చారు. వారందరికీ ధన్యవాదాలు. కూటమి అన్నాకా చిన్న చిన్న ఇబ్బందులు సహజం. వాటన్నింటిని అధిగమించి కలిసిమెలిసి ముందుకు సాగాలి. కూటమి స్ఫూర్తిని కొనసాగించాలి. కూటమి స్ఫూర్తిని పెంచే బాధ్యత తెలుగుదేశం, బీజేపీ నాయకుల కంటే మన పార్టీపైనే ఎక్కువ ఉంది. ప్రతిపక్ష ఓటు చీలనివ్వనని శపథం చేసి మూడు పార్టీలు కూటమిగా ఏర్పడ్డానికి కారణం శ్రీ పవన్ కళ్యాణ్ గారే. దానికి అనుగుణంగా మన ప్రయాణం సాగాలి. వైసీపీ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయింది. ఇంత ఆర్థిక విధ్వంసం మునుపెన్నడు జరగలేదు. రాష్ట్రం కష్టకాలంలో ఉంది. తోడుగా నిలబడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఎన్ని ఆర్థిక కష్టాలు చుట్టుముట్టినా ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చి తీరుతాం. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి గెలుపునకు ఎటువంటి స్ఫూర్తిని కొనసాగించారో... వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే స్ఫూర్తిని కొనసాగించాల"ని కోరారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 15 మార్చి 2025




# రాజకీయాల్లో నూతన ఒరవడి సృష్టించిన పార్టీ జనసేన



* అంచెలంచెలుగా పార్టీ ఎదిగిన తీరు అనిర్వచనీయం
* శ్రీ పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పోరాటాలు చేశాం
* ప్రజా ఉద్యమాలతో ప్రజల మనసు గెలుచుకున్నాం
* నవ శక నిర్మాణానికి పునరంకితమవుతాం
* జయకేతనం ఆవిర్భావ సభలో జనసేన పార్టీ ప్రజాప్రతినిధులు

శతఘ్ని న్యూస్: రాష్ట్ర రాజకీయాల్లో నూతన ఒరవడి తెచ్చిన పార్టీ జనసేన. పేద వాడి కంట కన్నీరు తుడిచేందుకు పుట్టిన పార్టీ జనసేన. రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. ఆయన స్ఫూర్తితో పోరాటాలు చేశాం. జనం కోసమే జనసేన అని చాటాం. బంగారు భవిష్యత్ లక్ష్యంగా నవశక నిర్మాణానికి కష్టపడి పని చేద్దాం అని జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పిలుపునిచ్చారు. పార్టీని బలోపేతం చేసుకుంటూ ప్రజా సేవలో పునరంకితం అవుదామన్నారు. కూటమి భాగస్వామ్య పక్షంగా స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరు చేతులు కలపాలని, యువత బంగారు భవిత కోసం పని చేస్తామని హామీ ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో జరిగిన 12వ ఆవిర్భావ సభ జయకేతనం వేదిక నుంచి అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగించారు. పిఠాపురం ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి సభకు శ్రీకారం చుట్టారు. కాకినాడ ఎంపీ శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సభకు స్వాగతం పలికారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు శ్రీ కోన తాతారావు సభను నిర్వహించారు.



* సామాన్యుడిని అందలం ఎక్కించిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్: శ్రీ కందుల దుర్గేష్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి

జయకేతనం సభను ఉద్దేశించి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ మాట్లాడుతూ "పేదవాడి కంట కన్నీరు తుడవడమే లక్ష్యంగా రాజకీయాలు ప్రారంభించిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త ఒరవడి సృష్టించిన నాయకుడు. రాజకీయాలు అధికారం కోసం కాదు.. సామాన్యుడిని అందలం ఎక్కించడానికన్న ఆలోచనకు పదును పెట్టిన నాయకుడు. 11 ఏళ్ల పోరాటంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించడంతోపాటు ప్రపంచ రాజకీయ చరిత్రలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. ఎత్తిన జెండా దించకూడదన్న శ్రీ పవన్ కళ్యాణ్ గారి రాజకీయవాదం, సమయోచిత నిర్ణయాలు, అలుపెరుగని పోరాటం ఆయన్ను జాతీయ స్థాయిలో అద్భుత నాయకుడిగా నిలబెట్టాయి. 11 ఏళ్ల పాటు నిర్విరామంగా సాగిన పోరాటం. వెన్ను చూపని ప్రయాణం మాకు స్ఫూర్తి. ఈ రోజున మేమంతా శాసన సభ్యులుగా ఎన్నికైనా, మంత్రిగా మీ ఎదుట నిలబడినా శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మా మీదున్న వాత్సల్యమే కారణం. అధికారం చేతికి వచ్చాక విర్ర వీగే ప్రభుత్వాలను, నోటికి వచ్చినట్టు మాట్లాడే దుర్మార్గులను చూశాం. శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాత్రం అప్పుడు ఇప్పుడూ నిరంతరం ఒకటే ఆలోచన కలిగిన వ్యక్తి. ప్రజలకు చేరువగా వెళ్లడం.. ప్రజా సమస్యలు తీర్చడం. అలాంటి నాయకుడి గురించి అరిచే వ్యక్తులను పట్టించుకోనవసరం లేదు. ప్రపంచ చరిత్రలో 100 శాతం స్ట్రయిక్ రేట్ సాధించి రికార్డు సృష్టించిన నాయకుడు ఆయన. అలాంటి నాయకుడి దార్శనికతలో పార్టీని బలోపేతం చేసుకుంటూ.. మంచి ప్రభుత్వాన్ని ముందుకు తీసుకువెళ్తూ.. ప్రజా సేవలో పునరంకితమవుదాం" అని అన్నారు.

* శ్రీ పవన్ కళ్యాణ్ వల్ల దేశం మొత్తానికి మంచి జరిగింది : శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ పార్లమెంటు సభ్యులు

కాకినాడ పార్లమెంటు సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... "సాధారణ మధ్య తరగతి కుటుంబంలో పుట్టి అందరిలాగే రాజకీయాలను దూరం నుంచి చూసే వ్యక్తికి పార్లమెంటు సెంట్రల్ హాల్లో ప్రమాణ స్వీకారం చేసే అవకాశం కల్పించిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. పార్లమెంటుకి పంపడమే కాదు.. సభలో ఏం మాట్లాడాలి? ఎంత బాధ్యతతో పని చేయాలి అన్న విషయాలపై ఎప్పటికప్పుడు సూచనలిస్తారు. గత ప్రభుత్వం జల్ జీవన్ నిధులు ఖర్చు చేయకుండా మురిగిపోయే స్థితికి తెస్తే, శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్వయంగా కేంద్ర పెద్దలతో మాట్లాడి స్కీముని పొడిగించేలా చేశారు. ఆయన వల్ల దేశం మొత్తానికి మంచి జరిగింది. అని అన్నారు.



* సౌత్ ఇండియా మోదీ శ్రీ పవన్ కళ్యాణ్: శ్రీ పంతం నానాజీ, కాకినాడ రూరల్ శాసనసభ్యులు

కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పంతం నానాజీ మాట్లాడుతూ.. "గతం, వర్తమానం, భవిష్యత్తు మూడింటినీ ఆలోచించి ముందుకు తీసుకువెళ్లే నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. 2019లో ఓటమి తర్వాత డీలా పడిపోతారనుకుంటే... ఈ ప్రస్థానం 25 ఏళ్లు అని ధైర్యం చెప్పారు. ఐదేళ్ల పాటు మాతో నిర్విరామంగా పోరాటాలు చేయించారు. సమస్య వస్తే తక్షణం స్పందించి, నేడు మమ్మల్ని ఈ స్థాయికి తెచ్చారు. ఎన్నికల తర్వాత ఆయన 100 రెట్లు పెరిగారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్థాయికి తగ్గట్టు పార్టీని పెంచుకుంటూ వెళ్లాలి. దేశంలో గౌరవ ప్రధాని శ్రీ మోదీ గారి తర్వాత అంతటి ప్రజాదరణ కలిగిన నాయకుడు ఆయన. ఇప్పటికే చాలా మంది ఆయన్ను సౌత్ ఇండియా మోదీగా అభివర్ణిస్తున్నారు. పరిస్థితులు కూడా అందుకు అనుకూలంగానే ఉన్నాయి. ఈ సభ నాటికి 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఎమ్మెల్సీలతోపాటు ఎంతో మంది ప్రజా ప్రతినిధులను ఆయన తయారు చేశారు. రానున్న రోజుల్లో ఈ వేదిక మీద మరింత మంది ఆశీనులు కావాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

* మా మన్యం వీరుడు శ్రీ పవన్ కళ్యాణ్: శ్రీ నిమ్మక జయకృష్ణ, పాలకొండ శాసన సభ్యులు

స్వతంత్ర పోరాట కాలంలో గిరిపుత్రులకు అండగా నిలిచిన మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు అయితే.. అదే గిరిజన ప్రాంతాల్లో పర్యటించి మా గిరిపుత్రుల కష్టాలు తీర్చిన మా మన్యం వీరుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. డోలీ మోతల నుంచి విముక్తి కలిగించిన వ్యక్తి. రహదారి సౌకర్యాలు లేని గ్రామాలకు రహదారులు వేయించారు. తాగునీటి కష్టాలు తీర్చారు. నా ఎస్సీ, ఎస్టీ, నా బీసీ అన్న వ్యక్తి– మాస్కు లేదని ప్రశ్నించినందుకు డాక్టర్ సుధాకర్ ని చంపేశారు. అప్పు తీసుకున్న పాపానికి గిరిజన మహిళను ట్రాక్టర్ తో తొక్కించారు. నడి రోడ్డుపై గిరిజన మహిళ పురుడు పోసుకోవడం గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట. గత ప్రభుత్వంలో గిరిజన ప్రాంతాలు నిర్లక్ష్యానికి గురైతే– శ్రీ పవన్ కళ్యాణ్ గారు నరేగా నిధులతో రోడ్ల సదుపాయం కలిపించారు. మా గిరిపుత్రులంతా శ్రీ పవన్ కళ్యాణ్ గారికి రుణపడి ఉంటాం. మా ప్రాంతాల అభివృద్ధిపై మరింత శ్రద్ధ పెట్టాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను" అన్నారు.



* పోరాటాలు చేశాం.. ప్రజల కోసం నిలబడ్డాం.. నవశకాన్ని నిర్మిద్దాం : శ్రీమతి లోకం మాధవి, నెల్లిమర్ల శాసన సభ్యురాలు

నెల్లిమర్ల శాసన సభ్యురాలు శ్రీమతి లోకం మాధవి మాట్లాడుతూ "రాష్ట్రంలోనే మొదటి సీటు నాకు ఇచ్చి వీర మహిళలకు జనసేన ఎంత గౌరవం ఇస్తుందో శ్రీ పవన్ కళ్యాణ్ గారు రుజువు చేశారు. సీటు ఇవ్వడంతో పాటు అఖండ మెజారిటీతో విజయం సాధించే వరకు మా వెన్నంటి ఉండి మాకు చేయూత ఇచ్చిన నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. ఆయనకు హృదయ పూర్వక ధన్యవాదాలు. అవమానాలు, అరెస్టులు, వ్యక్తిగత అవహేళనలు పడి ముందుకు వచ్చాం. శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపే శిరోధార్యంగా అన్ని వర్గాలకు అండగా నిలిచాం. ప్రజల కోసం నిలబడి.. ప్రజల కోసమే జనసేన అని చాటాం.. ఇక మీదట నవశక నిర్మాణానికి కష్టపడి పని చేయాలి" అన్నారు.

* సమకాలీన రాజకీయాల్లో స్వార్థం లేని రాజకీయ నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్: శ్రీ కొణతాల రామకృష్ణ, అనకాపల్లి శాసనసభ్యులు

అనకాపల్లి శాసన సభ్యులు శ్రీ కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ.. "కారణ జన్ముడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. గత ఎన్నికల్లో ఒంటిచేత్తో కురుక్షేత్ర సంగ్రామం నడిపించారు. కూటమి లేకపోతే అధికారం లేదు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు లేకపోతే కూటమి లేదు. కూటమి ఏర్పడితేనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్న ఉద్దేశంతో మూడు పార్టీలను కలిపిన మహనీయుడు. శ్రీ మోదీ గారు నా చెంత పవన్ ఉన్నారు అని చెప్పారు. రాష్ట్ర ప్రజలంతా శ్రీ పవన్ కళ్యాణ్ గారి చెంతన ఉన్నారని నిరూపించారు. సమకాలీన రాజకీయాల్లో స్వార్థం లేని రాజకీయాలు చేసే నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. సకల సౌఖ్యాలు ఇచ్చే సినిమాలు వదిలి, స్వప్రయోజనాలు పక్కన పెట్టి రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా నిర్విరామంగా పోరాటం చేశాం. పోలవరం, స్టీల్ ప్లాంట్, సుజల స్రవంతి, రైల్వే జోన్ ఏర్పాటు లాంటి అంశాల్లో ఎన్నికల ముందు నేనున్నానని చెప్పారు. ఎన్నికలు అయిన ఎనిమిది నెలల్లోనే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపారు. కేంద్రం నుంచి ఆయన ఏమీ ఆశించరు. అందుకే ఆయన ఏం అడిగినా కేంద్రం కాదనదు. ఆయనకు పదవి అవసరం లేదు. ప్రజా క్షేమమే కావాలి. అలాంటి నిస్వార్థ నాయకుడిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు.

* ఒక వ్యక్తి కష్టం.. ప్రజలకు ఆయన మీదున్న నమ్మకంతో గెలిచాం: శ్రీ పంచకర్ల రమేష్ బాబు, పెందుర్తి శాసన సభ్యులు

పెందుర్తి శాసన సభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు గారు మాట్లాడుతూ.. 'ఒక వ్యక్తి కష్టం. ఆయన మీద ప్రజలకున్న నమ్మకంతో మేమంతా ఎమ్మెల్యేలుగా గెలిచాం. ప్రతి ఇంట్లో కొడుకు మాదిరి శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేసిన పోరాటాలు గుండెల్లో పెట్టుకుని ప్రజలు తోడుండి నడిపించారు. 21కి 21 మంది గెలవడం మా గొప్ప కాదు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి కష్టం. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లో ప్రభుత్వ ప్రతిష్ట పెంచారు. ఇప్పటికీ ప్రజా సమస్యలపై స్పందిస్తూనే ఉన్నారు. రాజకీయాలు పదవుల కోసం కాదు ప్రజల అవసరాలు తీర్చడానికి అన్న ఆయన మాటలు పాటిస్తూ ముందుకు వెళ్తాం" అన్నారు.

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




శనివారం, 15 మార్చి 2025



**పిఠాపురం ప్రజల కష్టాన్ని మరువం: శ్రీ శంకర్ గౌడ్, జనసేన పార్టీ తెలంగాణ ఇంఛార్జ్**

జనసేన పార్టీ తెలంగాణ ఇంఛార్జ్ శ్రీ శంకర్ గౌడ్ మాట్లాడుతూ “పిఠాపురం ప్రజల కష్టం నేడు రాష్ట్ర రాజకీయాలను శాసిస్తోంది. మీ కష్టాన్ని మరువం. జనసేన పార్టీ తెలంగాణలో పుట్టినా ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధిపథంలో దూసుకుపోతుంది. ఎన్నో కష్టనష్టాలకోర్చి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పార్టీని ఈ స్థాయికి తీసుకువచ్చారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణలోనూ ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాము. శ్రీ పవన్ కళ్యాణ్ గారి కోసం యువరక్తం ఎదురు చూస్తోంది. కొంత సమయం మాకు కేటాయిస్తే అక్కడా ఇలాంటి విజయోత్సవ సభ నిర్వహించుకుంటాం అని అన్నారు.

**మా ఆస్తులు జగన్ కాజేశాడు : శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి**

మాజీ మంత్రి శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. బాలినేని వైసీపీని వీడతాడంటే ఎవరూ నమ్మలేదు. అందుకు కారణం ఉంది. నాకు జగన్ తండ్రి రాజశేఖరరెడ్డి రాజకీయ భిక్ష పెట్టాడు. నాకు వైఎస్ఆర్, ఎన్టీఆర్ ఇద్దరూ ఇష్టం. జగన్ తండ్రి రాజకీయ భిక్ష పెట్టారని నాలుగేళ్ల పదవీ కాలం వదులుకుని అతని వెంట నడిచా. అధికారంలోకి వచ్చాక మంత్రి పదవి ఇచ్చి తీసేశాడు. నాడు తన గురించి మాట్లాడాడని శ్రీ రఘురామ కృష్ణంరాజుని కొట్టించాడు. నేడు పోసానిని జైలుకి వెళ్లి పరామర్శిస్తాడు. శ్రీ చంద్రబాబు గారి భార్య గురించి, శ్రీ పవన్ కళ్యాణ్ గారి కుటుంబం గురించి మాట్లాడితే బాధ ఉండదా? చేసిన దుర్మార్గాలు ఎక్కడికీ పోవు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు గౌరవించిన రోజునే జనసేనలో చేరి ఉండాల్సింది. బాలినేని జనసేనలో చేరి కూటమిని విడగొడతాడు అని కొన్ని పత్రికలు రాశాయి. నా వల్ల శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఎలాంటి ఇబ్బంది కలగదు. నా వల్ల ఆయన ఎదగాలని కోరుకునే ఏ పదవి అడగలేదు. పార్టీలో చేరినప్పుడు కేవలం మీతో సినిమా చేయాలని మాత్రమే అడిగాను. అందుకు ఆయన ఒప్పుకున్నారు. ఆ కోరిక తీరితే చాలు. నాకు ప్రాణం ఉన్నంత వరకు పదవి ఉన్నా లేకున్నా శ్రీ పవన్ కళ్యాణ్ గారి వెంటే ఉంటా.. రాజకీయాల్లో మా తండ్రి గారు ఇచ్చిన ఆస్తిలో సగం అమ్ముకున్నాను. జగన్ మా ఆస్తులు, మా వియ్యంకుడికి ఉన్నవి కూడా కాజేశాడు. నాతో సహా గత ప్రభుత్వంలో పని చేసిన ఎమ్మెల్యేలందరిపైనా విచారణ జరపాలి” అన్నారు.



కాకినాడ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ “జనసేన పార్టీ జరుపుకొన్న 11 ఆవిర్భావ దినోత్సవాలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసింది. 12వ ఆవిర్భావ సభతో ఆ పార్టీ పూర్తిగా కనుమరుగైపోవడం ఖాయం” అన్నారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ తమ్మిరెడ్డి శివశంకర్ మాట్లాడుతూ.. “ఎన్నో అడ్డంకులు సవాళ్ల మధ్య 11 ఆవిర్భావ దినోత్సవాలు జరుపుకున్నాం. ఈ రోజున ఉత్సవం జరుపుకొంటున్నాం. మనమంతా ఇంకా సుదీర్ఘ ప్రయాణం చేయవలసి ఉంది. శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆలోచనా విధానం, సిద్ధాంతాలను ఆచరిస్తూ మనమంతా లక్ష్యాన్ని చేరదాం” అన్నారు. పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి కదలి ఈశ్వరి మాట్లాడుతూ.. “శ్రీ పవన్ కళ్యాణ్ గారు మహిళలకు ఇచ్చే ప్రాధాన్యత గౌరవానికి తార్కాణం సభలో ఏర్పాటు చేసిన శ్రీమతి డొక్కా సీతమ్మ గారి ద్వారం. వీర మహిళ అనే ట్యాగ్ తో పార్టీలో పని చేస్తున్న ప్రతి మహిళకు ఆయన ఇచ్చే ప్రాముఖ్యతకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నామ”ని అన్నారు.

జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. “జనసేన పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టి కేంద్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వ బీజం వేసిన పిఠాపురం నియోజక వర్గ ప్రజలను మరువం. పిఠాపురం ప్రజల ప్రేమను గుండెల్లో పెట్టుకుంటాం. ఈ నియోజకర్గ ప్రజల ఆత్మాభిమానాన్ని, గౌరవాన్ని కాపాడుతాం. సదా మీ సేవలతో తరిస్తాం. జనసేన పార్టీ వచ్చింది మార్పు కోసం. మేము కోరుకున్న మార్పునకు పిఠాపురం పరిధిలోని యంత్రాంగం పనితీరు నిదర్శనం. రాబోయే రోజుల్లో శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్తామ”ని అన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ,”12 ఏళ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలు ప్రజలకు మంచి చేస్తాయి. 12వ ఏట అడుగిడిన జనసేన పార్టీ రాష్ట్రంలో దుష్ట వైసీపీని గద్దె దించి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. వైసీపీ నాయకులు ఇదే ఒరవడి కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కి పరిమితం చేస్తామ”ని అన్నారు.







SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 15 మార్చి 2025







## పాదగయ పుణ్యక్షేత్రం వద్ద భోజన పంపిణీ



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం మరియు జయకేతనం సభను పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, ఇతర ప్రజలకు పాదగయ పుణ్యక్షేత్రం వద్ద భోజన పంపిణీ కేంద్రం ద్వారా 5,000 మందికి శాఖాహారం అందించామని జనసేన జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు గర్వకారణమని, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ గారి ఆదర్శాలను అనుసరిస్తూ, గత 2 సంవత్సరాలుగా పిఠాపురం పశువుల సంతలో రైతులకు "ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం" ద్వారా శనివారం రోజుల్లో 600 నుంచి 1,000 మందికి భోజనం, త్రాగునీరు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో వీరమహిళ పిల్లా రమ్యజ్యోతి, కందా శ్రీనివాసు, గుండ్ర సీతారాం, గాది చంద్రరావు, మొగిలి శ్రీను, కొప్పుల చక్రధర్, జ్యోతుల గోపి, మంతెన గణేశ్, చెశెట్టి భద్రం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఐశ్వర్యసిద్ధి గణపతి వార్షికోత్సవ వేడుకల్లో జ్యోతుల

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామం లోని ఏభ్భ కాలనీలో వెలసిన శ్రీ ఐశ్వర్యసిద్ధి గణపతి స్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో శ్రీనివాసు గారిని ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఆలయ కమిటీ పెద్దలతో కలిసి గణపతి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ, దుర్గాడ గ్రామంలో ఐశ్వర్యసిద్ధి గణపతి ఆలయం విశేషంగా ప్రాచుర్యం పొందిందని, ఆలయ అభివృద్ధిలో నిరంతర సేవ చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, ఏభ్భ కాలనీలో దైవ, సామాజిక కార్యక్రమాలకు తన వంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాపారపు వెంకటరమణ, కొసిరెడ్డి ఆదినారాయణ, ఉంగరాల బాబురావు, కుర్రు శ్రీను, గారపాటి మాణిక్యం, ఉంగరాల నాగేశ్వరరావు, కందా శ్రీను, మొగిలి శ్రీను, మంతెన గణేష్, కొప్పుల చక్రధర్, జ్యోతుల గోపి, కొలా నాని తదితరులు పాల్గొన్నారు. జ్యోతుల శ్రీనివాసు ఆలయ అభివృద్ధికి, గ్రామ సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.



## ముట్లూరులో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



శతఘ్ని న్యూస్: ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని వట్టిచేరుకూరు మండలం ముట్లూరు గ్రామంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని జండా దిమ్మె వద్ద జనసేన నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి, పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలోని సమస్యలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి నేతృత్వంలో పరిష్కరించేందుకు జనసేన పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిగా చూడటానికి అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వట్టిచేరుకూరు మండల ప్రధాన కార్యదర్శి అల్లం రామయ్య, మండల కార్యదర్శి గంగిశెట్టి వెంకట్, మండల సంయుక్త కార్యదర్శులు ప్రవీణ్, సాయి, ముట్లూరు గ్రామ వార్డు మెంబెర్ బీరాల శ్రీనివాసరావు, మాజీ వార్డు సభ్యులు టి. పాపయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు వై. రాంబాబు, జనసేన నాయకులు పి. తంబీ, నాగయ్య, పశ్యావుల సాయి, అల్లం రంగా, మాజీ సొసైటీ అధ్యక్షులు అల్లం చిన్నా, బుర్రి నాగేశ్వరరావు, కిషోర్ రాయల్స్, నరేష్, రాజేష్, రమేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు నగర జనసేన పార్టీ కార్యదర్శి కొత్త కోటి ప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. శీనువాసు రావు తోట శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గుడి వద్ద కేక్ కట్ చేసి, ఆనందోత్సాహాలతో పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా కొత్త కోటి ప్రసాద్ మాట్లాడుతూ, జనసేన అధినేత మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటారని, గత వైసీపీ ప్రభుత్వ అన్యాయాలను ఎండగట్టడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అలాగే, కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో పవన్ కళ్యాణ్ గారి పాత్రను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు కూడా ప్రశంసించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి అల్ల హరి, బీజేపీ నాయకులు అప్పటిశెట్టి రంగా, జూపూడి భవాని, తెలుగు దేశం పార్టీ నాయకులు నాగూర్ వలీ సుభాని, మాజీ కార్పొరేటర్ వంజరపు రత్నకుమారి, జనసేన డివిజన్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వరరావు, చందు శీనువాసు రావు, శ్రీకాంత్, చింతకాయల శివ, నగర నాయకులు సోము ఉదయ్ కుమార్, అల్ల హరి యుగంధర్, రామిశెట్టి శీను, పగడాల రామకృష్ణ, రాజేష్ రాజు, వంజరపు దేవి ప్రసాద్, రేజేటి శేఖర్, రేజేటి శీనువాసు రావు, బాజీ కుమార్, స్వామి, కొత్త కోటి ఉమా లక్ష్మి, రేజేటి రాజీ తదితరులు పాల్గొన్నారు.



## 56వ డివిజన్ లో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: గుంటూరు తూర్పు నియోజకవర్గం, జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు తూర్పు నియోజకవర్గం 56వ డివిజన్ లో నెహ్రూ నగర్ 6వ లైన్ జనసేన దిమ్మ వద్ద ఉదయం 9:00 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కనకదుర్గ శ్రీనివాస్, కలగంటి త్రిపుర కుమార్, చుండూరు రామకృష్ణ, 56వ వార్డ్ అధ్యక్షులు పులిగడ్డ నాగేశ్వరరావు, పులిగడ్డ గోపి, బిట్రగుంట శ్రీనివాస్, తన్నీరు శివ నాగరాజు, ఆర్టీవో సాయి, గుంటూరు తూర్పు నియోజకవర్గం ఐటీ వింగ్ కోఆర్డినేటర్ రవితేజ నిస్సంకరరావు పాల్గొన్నారు. అలాగే పాదాల వీరస్వామి, దుర్గారావు, మంత్రి సాయి, హరి, శివరామారావు, అయ్యప్ప, ఏనుగులు సుబ్బారావు, దేగల వెంకటేశ్వరరావు, భాస్కర్, గిరి, తోట అయ్యప్ప, ఉదయ్, రామకృష్ణ, బిజెపి నాయకులు ఆళ్ళ దాస్, మిరియాల శంకర్, సతీష్, గోవర్ధన్, హరి, పృధ్వీ, పూర్ణ, శివ, రామ, కోటేశ్వర చంద్, కోటి, సోము, మోహన్, వంశీ, సత్య, శ్రీనివాస్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నేతలు మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం లో రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతామని, పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 15 మార్చి 2025







# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 15 మార్చి 2025


## కూకట్పల్లి నియోజకవర్గంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



శతఘ్ని న్యూస్: హైదరాబాద్ – కూకట్పల్లి: జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ సౌజన్యంతో అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, "జనసేన పార్టీ ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తోంది. పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడతాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కొల్లా శంకర్, సత్యసాయి, అడబాల షణ్ముఖ, బలిజేపల్లి శంకర్రావు, పులగం సుబ్బు, మూసాపేట్ డివిజన్ జనసేన నాయకులు సుదర్శన్, వెంకటస్వామి, కిరణ్ రెడ్డి,అంజిబాబు, తిరుపతిరావు, సంతోష్, కుమార్, లక్ష్మీనారాయణ, రఘు తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు. కూకట్పల్లి జనసేన నాయకులు జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి విగ్రహావిష్కరణ



శతఘ్ని న్యూస్: రాయచోటి నియోజకవర్గంలోని శిబ్యాల గ్రామం (ముష్టి మాకులపల్లి) తొగటపల్లెలో నూతనంగా నిర్మించిన చౌడేశ్వరి దేవి గుడిలో శుక్రవారం మధ్యాహ్నం విగ్రహావిష్కరణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మరియు టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివ ప్రసాద్ నాయుడు (గుట్ట బాబు) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విగ్రహావిష్కరణ అనంతరం గ్రామ ప్రజలు రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మరియు శివ ప్రసాద్ నాయుడు లకు శాలువాలు, గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వీరు దేవి ఆశీస్సులతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దు శెట్టి రామయ్య, భోజనపు నాగేష్, తుమ్మ గింజల వెంకటరమణ, చిన్నకోట్ల హరీష్, ముద్దు శెట్టి వెంకటేష్, ముద్దు శెట్టి లక్ష్మి, తుమ్మ గింజల రాంబాబు, బూమల నారాయణ సహా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. చౌడేశ్వరి దేవి ఆలయ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గ్రామస్తులు, భక్తులు ఈ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

## జయకేతనం సభకు తరలి వెళ్ళిన ఎమ్మెల్యే నాయకర్ సైన్యం

శతఘ్ని న్యూస్: పిఠాపురం, చిత్రాడలో జరుగుతున్న జయకేతనం భారీ బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం నుండి బస్సులు, కార్లు, మోటర్ సైకిళ్లతో భారీ ర్యాలీగా జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పిఠాపురం బయలుదేరారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సరికొత్త శకం ప్రారంభమైందని, ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన కట్టుబడి ఉందని తెలియజేశారు. జయకేతనం సభ ద్వారా జనసేన ముఖ్య లక్ష్యాలు, ప్రజల కోసం చేపట్టే కార్యక్రమాలు ప్రజలకు చేరువవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న జనసైనికులు, వీర మహిళలు పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంపై తమ నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ, జనసేన విజయానికి తాము అంకితభావంతో కృషి చేస్తామని తెలిపారు.








## నిరుపేదలకు ఆర్థిక సాయం



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాజంపేట జనసేన పార్టీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ సహకారంతో శుక్రవారం ఇద్దరు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం చేశారు. కొత్త మాధవరం ముకుందా శ్రమం గ్రామానికి చెందిన దత్తాపురం మధు గత మూడు నెలల క్రితం మాధవరం–1 పంచాయతీలోని వాసవి కాలేజ్ ఎదురుగా రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డాడు. దీంతో వారి కుటుంబం రోడ్డున పడింది. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉండగా నిరుపేద కుటుంబం కావడంతో జీవనాధారం ఇబ్బందికరంగా మారింది. దీంతో జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య రూ.10 వేల చెక్కును అందించారు. అలాగే మరో నిరుపేద కుటుంబ మహిళ అయిన రాగూరు శ్రావణికి రూ10 వేల చెక్కు అందించారు.

## జనసేన భారీ ర్యాలీ



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని 28వ డివిజన్ అధ్యక్షుడు మామిడి రామారావు ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో భారీ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ అధ్యక్షుడు పసుపులేటి నరసింహారావు, 30వ డివిజన్ అధ్యక్షుడు దాసరి వెంకటేశ్వరరావు, నగర సంయుక్త కార్యదర్శి శ్రీపతి భూషయ్య, 23వ డివిజన్ అధ్యక్షుడు దళవాయి కిషోర్, 24వ డివిజన్ ఉపాధ్యక్షుడు గిరి, కొత్తకోటి ప్రసాద్, ఖరీదు కోటేశ్వరరావు, పవన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం పిఠాపురంలోని చిత్రాడ బహిరంగ సభకు భారీ ఎత్తున జనసేన నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జనసేన పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరి సహకారం అమూల్యమని నేతలు పేర్కొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ పంపిణీ



★జనసేన పార్టీ జిల్లా నాయకులు సనత్ కుమార్

శతఘ్ని న్యూస్: భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా ఎగ్జామ్ ప్యాడ్‌లను జనసేన పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా నాయకులు జేరిపోతుల సనత్ కుమార్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను భూపాలపల్లి జిల్లాలో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. జనసేన నాయకుడు కాల్వ రాజశేఖర్ మాట్లాడుతూ, జనసేన పార్టీ దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయికి ఎదుగుతోందని, రాజకీయ విలువలతో, జీరో బడ్జెట్ పాలిటిక్స్ ద్వారా సామాన్యులకు ఆశాజ్యోతి చూపిస్తున్న ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ గారేనని అన్నారు. ఈ కార్యక్రమంలో శేషజ్వాల రాజేష్, పైడిమల్ల రాజు, పోలోజు అవినాష్, నారా రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 15 మార్చి 2025




JSP IRELAND

# A FRONT LINE SOLDIER'S MESSAGE



మానవత్వపు విలువలు మంటగలుస్తుంటే,
అన్యాయాలు అధికారానికి అలవాటుగా మారిపోతుంటే,
ప్రజల కోసం నిర్మించిన చట్టాలు చట్టుబండలు అవుతుంటే...
స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని గుండె నిండా నింపుకున్న **నిప్పుకణిక రగిలిన రోజు**,

భంగపడిన సామాన్యుడి కన్నుల్లో కన్నీరు ఇంకిపోతుంటే, చూస్తూ ఊరుకోకుండా,
చేసేదాన్ని చెప్పుకోకుండా, చేయాల్సింది చేస్తూనే...

రాముడు రాజ్యం విడిచిన రోజు, ఉన్నదంతా ప్రజలకు పంచిన రోజు,
సామాన్యుడి రక్షణ కవచ దక్షుడై... **దానవేంద్రుడే దిగివచ్చిన రోజు.**
**CPF(Common Protection Force)**

నవరాజ్యం రావాలని, యువరాజ్యానికి సారథ్యం వహిస్తూ,
మధిస్తూ, శోధిస్తూ, పాపపంకం నుంచి పద్మాలు పుట్టించాలని ప్రయత్నిస్తుంటే...
ఇంకా దుర్మార్గం పెట్రేగిపోతుంటే, తోడేళ్ళ గుంపు అధికారాన్ని చలాయిస్తుంటే,
నక్కలు విషప్రచారాల ఊళలు వేస్తుంటే, పందికొక్కులు ప్రజల సొమ్ము తినేస్తుంటే,
అబద్ధం దర్జాగా బ్రతికేస్తుంటే... **నిజాయితీతో నిర్భయంగా, నిజం తిరిగి ప్రశ్నించిన రోజు.**
**14th March 2014**

నిద్రావస్థలోని సమాజం అపస్మారక స్థితిలోకి జారిపోతుంటే, కోటి గొంతులు కోరి శక్తి కోసం అర్థిస్తుంటే...
**సృష్టి కారణమైన ఆ మహాశక్తి స్పందించిన రోజు... చేయి అందించిన రోజు...**
**ఆ చేయి పిడికిలి బిగించిన రోజు, పిడికిలి దేశపు జెండా పొగరు చూపించిన రోజు,**
**రాజకీయంలో భూకంపం పుట్టిన రోజు, రాజకీయాలు భూమార్గం పట్టిన రోజు,**
**అమ్మ పంపిన శక్తిని ఇచ్చే అన్న కోసం ఏళ్లు ఎదురుచూసిన మా నవతరం, యువతరం కల పండిన రోజు.**
**21 out of 21**

కులాల కుళ్లు కుతంత్రిష్టులు,
మతాల మతలబిష్టులు, రంగుల రేసిస్టులు రాజాకీయాలను
రాచపుండులుగా మార్చేసిన కాలంలో...
సనాతనంలో ఆధునికుడిగా,
ఆధునికంలో సనాతనుడిగా,
ఆధ్యాత్మికంగా అత్యంత ఎత్తులోంచి అన్నింటిని చూసే పవన్ కల్యాణ్ ఒక్కడికే...
"**పర్వతం వంగి ఎవడికి సలాం కొట్టదు**" అనగలిగే సత్తా, దమ్ము, ధైర్యం ఉంది.

ప్రతిజ్ఞ

**పవన్ కల్యాణ్ ఇచ్చిన ధైర్యాన్ని,**
నా స్వరాన్ని, కలాన్ని,
నాలాంటి సామాన్యుల బలాన్ని ఆయుధంలా మార్చుకుని...
ఇంకా మిగిలి ఉన్న యుద్ధంలో సేనాని కోసం
**ముందు వరుసలో నుంచుని , మందుపాతర పేల్చుకోవడానికి**
సెకను కూడా సంకోచించని సైనికుడిగా...
**నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థతలను నమ్మిన నిజమైన సైనికులందరికీ...**
**జనసేన ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు!** 🚩

Chetan Kolker
Chetan Kolker (ఓడకళాసీ)
FRONTLINE SOLDIER
JSP IRELAND

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 15 మార్చి 2025







## రామగుండం నియోజకవర్గంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



శతఘ్ని న్యూస్: రామగుండం నియోజకవర్గంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామగుండం మండల ఉపాధ్యక్షుడు మోతె రవికాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మంథని శ్రావణ్ జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ కార్యకర్తలు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంథని శ్రావణ్ మాట్లాడుతూ, జనసేన పార్టీ తెలంగాణలో పార్టీ స్థాపించి దేశ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తిగా ఎదిగిందని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ గారు సామాన్యుడి గొంతుగా మారి యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా రాష్ట్ర భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ తెలంగాణలో కూడా బలమైన రాజకీయ శక్తిగా ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మండల ఉపాధ్యక్షుడు మోతె రవికాంత్, చెట్టి రాజశేఖర్, షంషీర్, జూల నవీన్, మనోజ్, రామచందర్, నరేష్, నజీర్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐ పంగిడి గ్రామంలో జనసేన ఆవిర్భావ విజయోత్సవ కార్యక్రమం

శతఘ్ని న్యూస్: తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు నియోజకవర్గం, ఐ పంగిడి గ్రామంలో శుక్రవారం జనసేన ఆవిర్భావ విజయోత్సవ జయకేతనం కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ మధ్యభాగంలో ఉన్న సంత మార్కెట్ వద్ద అందరికీ అందుబాటులో ఉండేలా నూతనంగా జనసేన కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాన్ని గ్రామాధ్యక్షులు వాసిరెడ్డి వెంకటేష్ కన్నప్ప, సీనియర్ నాయకులు కొప్పాక విజయ్ కుమార్, పెరుగు శివ, మడిచర్ల నాగరాజు, పూటి జగదీష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసైనికులు, గ్రామస్థులు పాల్గొని విజయోత్సాహాన్ని పంచుకున్నారు. జనసేన జెండాను ఎగురవేసి, స్వీట్స్, డ్రింక్స్ పంపిణీ చేశారు. పీఠాపురంలో జరుగుతున్న జయకేతనం సభను విజయవంతం చేయడానికి ఐ పంగిడి నుండి 5 కార్లతో జనసేన నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని కొవ్వూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొప్పాక విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇన్‌చార్జి టివి రామారావు గారితో కలిసి అందరూ చలో పిఠాపురం సభలో పాల్గొనడానికి సన్నద్ధమయ్యారు.




## మానసిక వికలాంగుల విద్యార్థులతో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



శతఘ్ని న్యూస్: గిద్దలూరు: గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి బెల్లంకొండ సాయిబాబు ఆదేశాల మేరకు, రాచర్ల మండల జనసేన నాయకులు గోపాల్, శంకర్ నాయుడు సహకారంతో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గిద్దలూరులోని మానసిక వికలాంగుల పాఠశాలలో అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా జనసేన నాయకులు కేక్ కట్ చేసి, మానసిక వికలాంగుల విద్యార్థులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయుడు మాట్లాడుతూ, “జనసేన అధినేత మరియు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేదల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తూ, తమ సొంత సంపదను ప్రజా సేవ కోసం ఖర్చు చేసే మహనీయుడు” అని ప్రశంసించారు. రాబోయే కాలంలో జనసేన పార్టీ మరింత శక్తివంతంగా ఎదుగుతుందని తెలిపారు. మానసిక వికలాంగుల పాఠశాలలో జనసేన ఆవిర్భావ వేడుకలు జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు నాయుడు, పుల్లారావు, రవితేజ, గోపాల్, కోటేశ్వరరావు, విజయ్, తిరుమల శెట్టి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. జనసేన పండుగ రోజున పాఠశాలలో ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహించినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి గారు జనసేన నాయకులను అభినందించారు.

## రాజంపేటలో ఘనంగా జనసేన జయకేతనం సంబరాలు



శతఘ్ని న్యూస్: జనసేన జయకేతనం సందర్భంగా, జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాజంపేట అసెంబ్లీ మరియు పార్లమెంట్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు. అన్నమయ్య జిల్లా టీ.సుండుపల్లి మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి సర్కిల్ వద్ద ప్రజల సమక్షంలో జనసేన జెండా ఆవిష్కరణ చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామ శ్రీనివాస్ మాట్లాడుతూ, పిఠాపురం చిత్రాడలో నిర్వహిస్తున్న జయకేతనం బహిరంగ సభకు అన్నమయ్య జిల్లా నుండి వేలాది మంది జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, అభిమానులు భారీ ఎత్తున తరలివెళ్లారని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి ప్రసంగం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు మరింత చేరువవుతామని, ఆయన సైద్ధాంతిక బావజాలంతో కుల, మత, ప్రాంతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలకు భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు.

జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో త్యాగాలు, పోరాటాలతో ముందుకు సాగుతూ గత సాధారణ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థులు అసెంబ్లీ, లోకసభ స్థానాల్లో 100% స్ట్రైక్ రేట్ సాధించి చారిత్రక విజయాన్ని నమోదు చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమిలో ప్రధాన భాగస్వామిగా జనసేన ప్రజల ఆశీర్వాదంతో ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించిందని, రాష్ట్ర భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నంద్యాల రామయ్య, నీటి సంగం అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, జనసేన నాయకులు జగిలి ఓబులేసు, షేక్ సలీమ్, విజయభాస్కర్, మంగిరి రమణయ్య, గాలి వెంకటరమణ, శ్రీనివాసులు, కృష్ణయ్య, వెంకటయ్య, చెన్నంశెట్టి వెంకటరమణ, కేశవ, పెదబ్బా, హరికృష్ణ, బుజ్జి, లోకేష్, కళ్యాణ్, మహ్మద్ కైఫ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక గ్రామాల ప్రజలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## ఒంటిమిట్టలో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

★ఓపిక ఉన్నంతవరకు కాదు ఊపిరి ఉన్నంతవరకు నా పయనం జనసేనాని తోనే
★జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య
★పండగలా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్:ఒంటిమిట్ట: ఒంటిమిట్ట మండలంలోని కొత్త మాధవరంలో రాజంపేట జనసేన పార్టీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య హాజరై ఆ పార్టీ జెండాను ఆవిష్కరించి కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా రాటాల రామయ్య మాట్లాడుతూ..ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జనసేన పార్టీ ఆవిర్భవించిందన్నారు. మొట్టమొదటిసారిగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో నేడు పిఠాపురంలోని చిత్రాడలో కనివిని ఎరుగని రీతిలో ఆవిర్భావ దినోత్సవ సభను నిర్వహిస్తున్నారన్నారు.జనసేన పార్టీ ప్రస్థానంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎదుర్కొన్న అవమానాలు,అవరోధాలు దాటి నేడు ఇంత ఘనమైన ఆవిర్భావ సభ పండగను నిర్వహించుకుంటున్నామంటే మనమంతా పార్టీ నాయకుడికి కృతజ్ఞులై ఉండాలన్నారు. ఆయన మనకు సమాజంలో తీసుకొచ్చిన గౌరవం పార్టీ ద్వారా ఆయన ఆశయాలకు తోడు నిలవడం మనకు ఓ మధురానుభూతి దీనికి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలుపుతూనే ఉండాలన్నారు.అధికారం లేనప్పుడు ప్రజల కోసం ఎలా పోరాటాలు చేశారో అధికారంలో ఉన్నప్పుడు కూడా పవన్ కళ్యాణ్ ప్రజల కోసం అంతే తపిస్తున్నారన్నారు. తన పరిధిలో ఉన్న శాఖల ద్వారా ప్రజలకు సేవలు అందించాలనే పాలన సాగిస్తున్నారన్నారు. ఇప్పటివరకు ఏ పార్టీ నిర్వహించనంతగా జనసేన పార్టీ ఆవిర్భావ సభ జరుగుతోందంటే మనమంతా గర్వించదగ్గ విషయమన్నారు. ఓపిక ఉన్నంతవరకు కాదు ఊపిరి ఉన్నంతవరకు నా పయనం జనసేనాని తోనే నన్నారు. అనంతరం ఇటీవల మాధవరం-1 పంచాయతీలోని వాసవి కాలేజ్ ఎదురుగా యాక్సిడెంట్ రూపంలో చనిపోయిన దత్తాపురం మధు సతీమణి దత్తాపురం దేవికి, రాగూరు శ్రావణి కి రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జి మలిశెట్టి వెంకటరమణ ఆర్థిక సాయంతో ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని రామయ్య అందించారు అందించారు. పోరాటంగా ప్రారంభమై ప్రజ్వలా ప్రకాశిస్తూ ప్రభంజనంలా పరిభ్రమిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు జనసేన పార్టీనేతలకు,జనసేన వీర మహిళలకు,జనసైనికులకు తెలుగు ప్రజలందరికీ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దకోట్ల వెంకటసుబ్బయ్య,వెంకీ,జనసేన వీర మహిళలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 15 మార్చి 2025





## జయకేతనం సభకు తరలి వెళ్ళిన తాడేపల్లిగూడెం జనసైన్యం



శతఘ్ని న్యూస్: పిఠాపురం మండలం చిత్రాడలో జరగనున్న జయకేతనం సభకు తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, వీర మహిళలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జనసేన యువనాయకుడు బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ, జనసేన పార్టీ 12 ఏళ్ల కష్టం గత ఏడాది ఫలించిందని, అధికారం చేపట్టిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న ఆవిర్భావ సభ ఎంతో ప్రాధాన్యమున్నదని పేర్కొన్నారు. నాడు ప్రశ్నించిన జనసేన, నేడు పాలన చేస్తోందని, ఈ వేడుకలను పండుగ వాతావరణంలో జరిపించాలని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచించారని తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం నుంచి 300 కార్లు, 40 బస్సుల్లో జనసైనికులు జయకేతనం సభకు తరలి వెళ్తున్నారని, సభకు సురక్షితంగా వెళ్లి, సురక్షితంగా ఇంటికి తిరిగి రావాలని ఆయన కోరారు. పవన్ కళ్యాణ్ ఆలోచనలు, ఆవేశాలను ప్రపంచం గుర్తిస్తోందని, సినిమాల కంటే రాజకీయంగానే పవన్‌కు ఆదరణ పెరిగిందని బొలిశెట్టి రాజేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశీ, పుల్లా బాబి, అడపా ప్రసాద్, మైలవరపు రాజేంద్ర ప్రసాద్, పాలూరి వెంకటేశ్వరరావు, కేశవభట్ల విజయ్, మద్దాల మణికుమార్, పైబోయిన వెంకటరామయ్య, రౌతు సోమరాజు, నీలపాల దినేష్, బైనపాలేపు ముఖేష్, యంత్రపాటి రాజు, చాపల రమేష్, నల్లగంచు రాంబాబు, గుండుమొగుల సురేష్, కాళ్ల గోపికృష్ణ, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, కసిరెడ్డి మధులత, మధుశ్రీ నాయుడు, లక్ష్మీ ప్రసన్నతో పాటు జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## పార్టీని బలోపేతం చేయడంలో ఆవిర్భావ సభ అత్యంత కీలకం: వబ్బిన సన్యాసి నాయుడు



★కొత్తవలస – ఛలో పిఠాపురం

శతఘ్ని న్యూస్: మార్చి 14న పిఠాపురంలో జరుగుతున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు కొత్తవలస మండలం నుంచి జనసేన నాయకులు, జనసైనికులు భారీగా బయలుదేరారు. ఈ సందర్భంగా ఎస్. కోట నియోజకవర్గ జనసేన నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు మాట్లాడుతూ, "పార్టీని బలోపేతం చేయడంలో ఆవిర్భావ సభ అత్యంత కీలకంగా ఉండబోతోందని" పేర్కొన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కొత్తవలస అంబేద్కర్ సెంటర్‌లో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జనసైనికులు, వీర మహిళలు, మెగా అభిమానులు నినాదాలు చేస్తూ "జయప్రదం చేయాలి" అని ఉత్సాహంగా ర్యాలీగా బయలుదేరారు. మీడియాతో మాట్లాడిన వబ్బిన సన్యాసి నాయుడు మాట్లాడుతూ, "పిఠాపురంలో జరుగుతున్న ఆవిర్భావ సభలో ప్రజా సమస్యలు, పార్టీ భవిష్యత్ ప్రణాళికలపై తీర్మానాలు ప్రకటించబడతాయి. 100% స్ట్రైక్ రేట్‌తో 21 మంది ఎమ్మెల్యేలను గెలిపించి ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన పవన్ కళ్యాణ్ గారు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఈ సభ ఎంతో కీలకం" అని అన్నారు. ఎస్.కోట నియోజకవర్గంలోని 5 మండలాల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో 5 బస్సులు, కార్లు, బైక్‌లపై జనసేన నాయకులు, జనసైనికులు పెద్ద ఎత్తున తరలివెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస మండల పార్టీ నాయకులు రామదుర్గ, జిల్లా ప్రచార కార్యదర్శి మల్లువల్సా శ్రీను, యెర్రినాయుడు, గాలి అప్పారావు, కర్రి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హలో ఎచ్చెర్ల... ఛలో పిఠాపురం

★పిఠాపురం బయలుదేరిన ఎచ్చెర్ల జనసైన్యం

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డా. విశ్వక్సేన్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు భారీగా కార్లు, బస్సులతో తరలివెళ్లారు.

పిఠాపురం చిత్రాడలో జరుగుతున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభ కోసం ఎచ్చెర్ల నియోజకవర్గం పైడిభీమవరం ముఖద్వారం నుంచి ఈ రోజు ఉదయం భారీ జనసందోహంతో ర్యాలీగా బయలుదేరారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం సమన్వయ కమిటీ సభ్యులు కాకర్ల బాబాజీ, వడ్డాది శ్రీనివాసరావు, బాలి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఇంచార్జ్ విశ్వక్సేన్ ఆధ్వర్యంలో జనసైనికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు. జనసైనికులు జాగ్రత్తలు పాటించాలి అని సూచించిన శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు భూపతి అర్జున్, జి. సిగడాం మండల అధ్యక్షులు మీసాల రవి కుమార్, శ్రీకాకుళం జిల్లా జనసేన కార్యదర్శి బొంతు విజయ్ కుమార్, రణస్థలం మండల జనసేన నాయకులు మైలపల్లి రాంప్రసాద్, ఇతర మండల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పిఠాపురం బయలుదేరిన వీరఘట్టం జనసైన్యం




శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, జనసేన పార్టీ జయకేతనం సభకు వీరఘట్టం మండలం నుండి జనసైనికులు భారీగా బయలుదేరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీ మాట్లాడుతూ – "యువత రాజకీయ ప్రయాణంలో ముందుండి నడిపిస్తున్న పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, నాతో కలసి నడుస్తున్న పార్టీ నాయకులకు, జనసైనికులకు, వీర మహిళలకు 12వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు" అన్నారు. అలాగే, "కష్టాల కడలిలో గుండెల నిండా ధైర్యంతో, చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో, చిరునవ్వుతో 11 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలితంగా నేడు డిప్యూటీ సీఎం హోదాలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రజల కోసం పనిచేస్తున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో పిఠాపురంలో జరుగుతున్న ఆవిర్భావ దినోత్సవ సభకు పాలకొండ నియోజకవర్గ జనసేన శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయకృష్ణ గారి ఆధ్వర్యంలో జనసేన నాయకులు, జనసైనికులు భారీ సంఖ్యలో హాజరవుతున్నారు" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ క్రియాశీలక వాలంటీర్, సీనియర్ నాయకులు మత్స పుండరీకం, ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ పొట్నూర్ రమేష్, వీరఘట్టం జనసేన నాయకులు రౌతు గోవిందా నాయుడు, దత్తి గోపాలకృష్ణ, సరపల్లి అచ్యుత్, నందివాడా పండు, సిరాపు నాగరాజు, పుప్పాల పురుషోత్తం, రౌతు నవీన్, జామి అనిల్, మెడిద సందీప్, దండేలా సతీష్, సొండి సుమన్, బొత్స కార్తీక్, ఊయక శ్రీనివాసరావు, గుంట్రెడ్డి శ్రీనివాసరావు తదితర నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## పిఠాపురం బయలుదేరిన ఎం.ఎల్.ఎ చిర్రి బాలరాజు సైన్యం

శతఘ్ని న్యూస్: ఛలో పిఠాపురం – గోపాలపురం డైమండ్ జంక్షన్ నుంచి పోలవరం, చింతలపూడి, గోపాలపురం మూడు నియోజకవర్గాల నుంచి దాదాపు 50 బస్సులు, 500 కార్లతో భారీ ర్యాలీగా జయకేతనం సభకు బయలుదేరారు. ఈ ర్యాలీని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి, గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ సువర్ణ రాజు, చింతలపూడి జనసేన పార్టీ ఇంచార్జ్ మేక ఈశ్వరయ్య సహా అనేక మంది నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 15 మార్చి 2025




# అధికారంలో ఉన్నాం.... బాధ్యతతో వ్యవహరించాలి



**★ జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ శ్రీ కె.నాగబాబు**

శతఘ్ని న్యూస్: 11 ఏళ్ల జనసేన ప్రస్థానంలో ప్రతిపక్షంలో ఉంది. ఎన్నో పోరాటాలు చేసిన మనం ఇప్పుడు అధికార భాగస్వామ్యం ఉన్న నేపథ్యంలో బాధ్యతగా వ్యవహరించాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ శ్రీ కె. నాగబాబు గారు వెల్లడించారు. పిఠాపురం నియోజక వర్గం చిత్రాడలో నిర్వహించిన జనసేన పార్టీ ఆవిర్భావ సభ జయ కేతనంలో ప్రసంగించారు. బాధ్యత లేకుండా అడ్డగోలుగా మాట్లాడిన వైసీపీ నాయకుల పరిస్థితి ఇప్పుడు కళ్ళారా చూస్తున్నామని, అటువంటి పరిస్థితి ఇంకెవ్వరికి రాకూడదని శ్రీ నాగబాబు గారు అన్నారు. అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మొదటి నుంచీ మనకు క్రమశిక్షణ నూరి పోసారని అదే విధానంతో ఎప్పుడూ హుందాగా వ్యవహరించాలని అన్నారు. వైసీపీ నాయకుడు జగన్ నిద్రావస్థలో పిచ్చి కలలు కంటున్నారని ఇంకో 20 ఏళ్ల పాటు కలల్లోనే ఉండాలని ఎద్దేవా చేశారు. గంగా, యమున లాంటి జీవ నదులకు ప్రతీ పన్నెండేళ్ళకు పుష్కరాలు జరుగుతాయని ఆ కోవ లోనే నేడు జనసేన పుష్కర సంబరాలు జరుపుకుంటోందని అన్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి ప్రయాణం, నేడు ఆయన చేస్తున్న అభివృద్ధి భావి తరాలకు మార్గ దర్శకం అవుతుందని అన్నారు. ఎమ్మెల్సీగా ఎన్నికయ్యేందుకు నాకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు తెలుపుతున్నానని, ప్రభుత్వ పరిపాలనలో ప్రజా సేవ చేసేందుకు గాను, ఎమ్మెల్సీగా పోటీ చేసి ఎన్నికయ్యే అవకాశం కల్పించి నా బాధ్యతను పెంచిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, నామినేషన్ దాఖలు సందర్భంగా నాతో వెన్నంటి ఉన్న రాష్ట్ర మంత్రులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, శ్రీ నారా లోకేష్ గారు, ఎమ్మెల్యే శ్రీ కొణతాల రామకృష్ణ గారికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.












శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 15 మార్చి 2025




# జనసేన జయకేతనం సభ సైడ్ లైట్స్




* తెలుగుదనం ఉట్టి పడింది.. సనాతనం సమ్మోహన పరిచింది.. ప్రాంతాలను విస్మరించని జాతీయ వాదం కళ్లకు కట్టింది. ఓ వైపు భిన్న సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుతో కూడిన సాంస్కృతిక ప్రదర్శనలు.. మరోవైపు రాజకీయ రంగాన జనసేన సాధించిన విజయ పరంపరను తెలియపరచే వీడియో ప్రజంటేషన్లు.. లక్షలాది మంది జనసైనికులు, వీర మహిళల జయజయధ్వానాలు.. 100 శాతం స్ట్రయిక్ రేట్ విజయం తాలూకు సంబరాలు జయకేతనం సభా వేదికపై అంబరాన్ని తాకాయి. జ్యోతి ప్రజ్వలనతో మొదలైన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభలో ప్రతి ఘట్టం ఆహుతులను అలరించింది. కళలు, కళాకారులకు ఎల్లలు ఉండవన్న శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలకు అద్దంపడుతూ జయకేతనం సభ సాగింది.

* జనసేన పార్టీ జయకేతనం సభలో ప్రతి అంశంలోనూ పిఠాపురం నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. తెలుగు సంస్కృతిని పాటిస్తూ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం సభ ప్రారంభం అయ్యింది. పార్టీలో ఉన్న మహిళా శాసన సభ్యురాలు శ్రీమతి లోకం మాధవితోపాటు పిఠాపురం నియోజకవర్గానికి చెందిన వీర మహిళలకు జ్యోతి ప్రజ్వలన చేసే అవకాశం ఇచ్చారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం తెలుగుతల్లిని స్మరించుకుంటూ మా తెలుగుతల్లికీ మల్లెపూదండ గీతాలాపనతో సభ ప్రారంభించారు.

* ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని దిగంతాలకు చాటిన కూచిపూడి నృత్య ప్రదర్శనను సిద్ధేంద్రయోగి కూచిపూడి కళాక్షేత్రానికి చెందిన నర్తకీమణులు ప్రదర్శించారు. నృత్య ప్రదర్శనలో వివిధ రంగాల్లో తమదైన ముద్ర వేసిన తెలుగు ప్రముఖుల ఫోటోల ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం మహా గణపతిం మనసా స్మరామి అంటూ ఫ్లూట్ కళాకారిణి సభికులను మైమరిపించారు. ఆంధ్రాతో పాటు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల సంప్రదాయ ప్రదర్శనలకు జయకేతనం సభ వేదికగా నిలిచింది. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రత్యేక కళ డొల్లు కునీత, కేరళ ప్రాచీన యుద్ధ విద్య కలరి పయట్టు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. శతాబ్దాల కలరి పయట్టు విద్య వారసత్వాన్ని నిలబెడుతూ 5వ తరం గురువు వద్ద నేర్చుకున్న విద్యలో యువతులు అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కేరళకు చెందిన చెండా మేళ, గుజరాతీ సంప్రదాయ నృత్యంతోపాటు కర్ణాటక మల్కంబ్ ప్రదర్శనలు అబ్బురపరిచాయి. మత్స్యకారులకు జనసేన ఏ విధంగా అండగా నిలిచిందో తెలిపే నృత్య రూపకాన్ని ప్రదర్శించారు.

* సాంస్కృతిక కార్యక్రమాల మధ్యలో జనసేన పార్టీ 11 ఏళ్ల ప్రస్థానం. పిఠాపురం నియోజకవర్గంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పోటీ, గెలుపు తర్వాత సాధించిన ప్రగతి. జనవాణి జనసేన భరోసా కార్యక్రమం ద్వారా ప్రజల్లో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఏ విధమైన భరోసా నింపారు. అధికారం చేపట్టిన తర్వాత మంత్రిగా శ్రీ పవన్ కళ్యాణ్ గారి వద్ద ఉన్న శాఖలను ఎలా నడిపిస్తున్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల వివరాలు తెలియపరిచే విధంగా వీడియో డాక్యుమెంట్లు ప్రదర్శించారు. పార్టీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, శ్రీ కందుల దుర్గేష్ గారు రాష్ట్ర అభివృద్ధిలో తమవంతు ఎలాంటి పాత్ర పోషిస్తున్నారో తెలియ పరిచే విధంగా మరో ఏవీ ప్రదర్శించారు.

* మత్స్యకార సోదరులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారిపై చూపిన ప్రేమను తెలియపరుస్తూ చూపిన నృత్యరూపకం ఆకట్టుకుంది. గత ప్రభుత్వ హయాంలో విగ్రహాల ధ్వంసం, ఆలయాలపై దాడులు, తిరుమల లడ్డూ అపవిత్రత నుంచి వారాహి డిక్లరేషన్ వరకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేసిన పోరాటాల సమాహారంతో రూపొందించిన వీడియో డాక్యుమెంట్ ఆకట్టుకుంది.

* సభకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటకల నుంచి కూడా పెద్ద ఎత్తున జనసేన శ్రేణులు, ప్రజలు తరలివచ్చారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారికి మద్దతుగా గ్యాలరీల్లో తమ తమ భాషల్లో ప్రదర్శించిన ప్లకార్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

* జయకేతనం సభ నేపథ్యంలో పార్టీ శ్రేణులు పిఠాపురం కాకినాడ మధ్య, పిఠాపురం కత్తిపూడి మధ్య రహదారులు మొత్తం జనసేన జెండాలు, హోర్డింగులు, స్వాగత తోరణాలతో నిండిపోయింది.

* సుదూర ప్రాంతాల నుంచి సభకు వచ్చిన పార్టీ శ్రేణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్టాల్స్ పెట్టి ఆహారం, మంచినీరు, మజ్జిగ అందించారు. కొన్ని స్టాల్స్ లో పుచ్చకాయ ముక్కలు కూడా ఉచితంగా అందజేశారు.

* జయకేతనం సభకు వచ్చిన వాహనాలు నిలిపేందుకు నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశం పూర్తిగా నిండిపోవడంతో వాహనాలు రోడ్ల మీద నిలిపివేయాల్సి వచ్చింది. దీంతో కత్తిపూడి, కాకినాడ మధ్య ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది.

* జయకేతనం సభ విజయవంతం కావడంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారి ప్రసంగం ముగింపులో పెద్ద ఎత్తున బాణ సంచా పేల్చి స్థానిక పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 15 మార్చి 2025





